# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 469 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,శనివారం.20.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆర్థప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## పండుగలు వస్తే చాలు, దండుకోవడమేనా?
## ఆర్టీసీ ఛార్జీలపై హరీశ్‌రావు ఫైర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19**

దసరా సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయబోతున్నట్లు ప్రకటించడంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదిగా కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు చేశారు.' పండుగలు వస్తే చాలు ఆర్టీసీ బస్సు ఛార్జీలు అడ్డగోలుగా పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుండటం సిగ్గుచేటు. పల్లె వెలుగు సహా అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం.అదనపు సర్వీసుల పేరిట 50శాతం అదనపు ఛార్జీల దోపిడీ.. ప్రయాణికులకు పెను భారంగా మారుతున్నది. పండుగ సంబురం లేకుండా చేస్తున్నది. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకుండా, రెగ్యులర్ గా నడిచే బస్సులకే పండుగ స్పెషల్ బోర్డులు తగిలించి చేస్తున్న ఈ దోపిడీ ముమ్మాటికీ ప్రజాపీడనే అవుతుంది. తెలంగాణ ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజా పాలన, ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి?..అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## సిలైకారి ఎగ్జిబిషన్ ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క





**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19**

బంజారాహిల్స్ లో తమిళనాడు కాంచీపురానికి చెందిన పట్టు వస్త్రాల ఎక్సిబిషన్ "సిలైకారి" ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, కేంద్ర మాజీ మంత్రి, తిరునావక్కరసు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జట్టి కుసుమకుమార్ సిలైకారి ఎగ్జిబిషన్ ను నిర్వహిస్తున్న తమిళనాడుకు చెందిన అమృత ఈ కార్యక్రమములో ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తదితరులు ఉన్నారు

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ విచారణ.. ఆరుగురికి మళ్లీ నోటీసులు

**పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ విచారణ ప్రారంభం**
**బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు**
**ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలకు కూడా నోటీసుల జారీ**
**మరింత సమాచారం అందించాలని ఇరు పక్షాలను కోరిన స్పీకర్**
**ఎమ్మెల్యేల సమాధానాలకు ఇప్పటికే బీఆర్ఎస్ కౌంటర్ దాఖలు**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19**

తెలంగాణలో తీవ్ర రాజకీయ చర్చకు దారితీసిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ విచారణ ప్రక్రియను ప్రారంభించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై స్పీకర్ దృష్టి సారించారు. ఈ విచారణలో భాగంగా, పార్టీ మారిన ఎమ్మెల్యేలతో పాటు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలకు కూడా ఆయన తాజా నోటీసులు జారీ చేశారు. పార్టీ మార్పునకు సంబంధించి మరిన్ని వివరాలను సమర్పించాలని ఈ నోటీసుల్లో కోరారు.


స్పీకర్ నుంచి నోటీసులు అందుకున్న వారిలో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఉన్నారు. గతంలో స్పీకర్ పంపిన నోటీసులకు ఈ ఆరుగురు ఎమ్మెల్యేలు ఇప్పటికే తమ సమాధానాలను సమర్పించారు.

అయితే, ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాధానాలపై బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, కేపీ వివేకానంద, చింతా ప్రభాకర్ గత సోమవారం అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ ఉపేందర్‌రెడ్డికి రిజాయిండర్లు (వివరణకు ప్రతి వివరణ) అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు చట్టం నుంచి తప్పించుకోలేరని, ప్రజల దృష్టిలో వారు దొంగలుగా మిగిలిపోయారని వారు వ్యాఖ్యానించారు.




"రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసులో మూటలతో దొరికి తప్పించుకున్నారు, మేము తప్పించుకోలేమా అని వీరు అనుకుంటున్నారు. ఇక్కడ తప్పించుకున్నా న్యాయస్థానం ముందు తప్పించుకోలేరు. వీరి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయం. వారికి రాజకీయ భవిష్యత్తు లేకుండా ప్రజలే తీర్పు చెబుతారు" అని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. స్పీకర్ తాజా నోటీసులతో ఈ వ్యవహారం మరోసారి రాజకీయంగా వేడెక్కింది.

## హైదరాబాద్‌కు గోదావరి నీరు రూ.2,085 కోట్ల కాంట్రాక్టు దక్కించుకున్న రాంకీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19**

దేశంలో ప్రముఖ ఇన్‌ఫ్రా సంస్థలలో ఒకటైన రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) నుండి రూ.2,085 కోట్ల విలువైన కాంట్రాక్ట్‌ను దక్కించుకుంది. ఈ ఒప్పందం గోదావరి తాగునీటి సరఫరా పథకం – ఫేజ్ II & ఫేజ్ IIIకి సంబంధించినది. ఇందులో భాగంగా మూసీ నది పునరుజ్జీవనానికి సహాయపడటానికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ రిజర్వాయర్లను గోదావరి నీటితో నింపనున్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) కింద రాంకీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అనుబంధ సంస్థ అయిన మల్లన్నసాగర్ వాటర్ సప్లై లిమిటెడ్ ద్వారా ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. ఒప్పందంలో భాగంగా, రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెండేళ్లలో నిర్మాణాన్ని చేపడుతుంది. పూర్తయిన తరువాత 10 సంవత్సరాల పాటు నిర్వహణను చూసుకుంటుంది. "ఈ ప్రాజెక్ట్ పెరుగుతున్న తాగునీటి అవసరాలను తీర్చడమే కాకుండా స్థిరమైన నీటి మౌలిక సదుపాయాలను నిర్మించాలనే మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీతో భాగస్వామ్యం కావడం మాకు గర్వంగా ఉంది" అని రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యంచర్ల రత్నాకర నాగరాజా పేర్కొన్నారు.










## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారుసీఎం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19**

తెలంగాణ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ చేసిన ఫిర్యాదుపై అసెంబ్లీ స్పీకర్ తుది నిర్ణయం తీసుకుంటారని సీఎం రేవంత్ అన్నారు. ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. 'ఒక ప్రజా ప్రతినిధి మరొక పార్టీ జెండా కప్పుకున్నంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు. కాసేపటి క్రితం నేను కూడా కొందరికి కండువాలు కప్పాను. ఆ కండువా ఏంటో కూడా వాళ్ళు చూసుకోకుండా కప్పించుకున్నారు. పార్టీ ఫిరాయింపులపై నిర్దిష్ట నియమాలు లేవు' అని వ్యాఖ్యానించారు.

## ఈనెల 30లోపు స్థానిక ఎన్నికలు నిర్వహించలేం రేవంత్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్19,**

తెలంగాణ : సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం కష్టమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో తెలిపారు. ఎప్పుడు నిర్వహించాలనేదానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, హైకోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితులను హైకోర్టుకు వివరించి, తదుపరి చర్యలు కోరతామని పేర్కొన్నారు.




# బొల్లారం ప్రధాన రహదారి ముంపు నుండి విముక్తి కల్పించండి

## -ఆనంద్ కృష్ణారెడ్డి వినతి..



**బొల్లారం : సెప్టెంబర్ 19 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

గత కొన్నేళ్లుగా ప్రధాన రహదారి చిన్నపాటి వర్షానికి ముంపుకు గురై ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బొల్లారం బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. ఐడిఎ బొల్లారం నుంచి బొల్లారం పట్టణంలోకి ప్రవేశించడానికి వాడుకునే ప్రధాన రహదారి చిన్నపాటి వర్షానికి నీరు నిలిచిపోయి ఆ రహదారి గుండా రాకపోకలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా వివిధ పరిశ్రమలకు విధులకు హాజరు కావడం కోసం మహిళలు, పురుషులు నడుచుకుంటూ వెళ్ళుతుంటారని, అలా విధులకు వెళ్తున్న వారు నీరు నిలిచిపోయి ఉండడం వలన, వాహనాలు ప్రయాణం చేస్తూ ఉండడం వల్ల అనేక ఇబ్బందులు పెడుతున్నారని ఆయన చెప్పారు. పరిశ్రమలు,ప్రజల నుంచి పెద్ద మొత్తంలో పన్నులు వసూలు చేస్తున్నా ప్రజలకు అత్యంత అవసరమైన రహదారిని సక్రమంగా నిర్మించడంలో అధికారులు విఫలమౌతుండడం పట్ల ఒకింత ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణం ముంపుకు గురైన రహదారి పనులు పూర్తి చేసి ప్రజలను ఇబ్బందులు నుంచి కాపాడాలని ఆయన మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోకపోతే తమ బిజెపి పార్టీ తరపున మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.


# కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చేరు: సెప్టెంబర్ 19 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

తన జన్మదినం పురస్కరించుకొని కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. తన పుట్టినరోజును పురస్కరించుకొని వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఆర్థిక అభివృద్ధి సాధించాలని వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల అభిమానం, ఆశీర్వాదం ఎల్లప్పుడూ తనపై ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సీఎం రేవంత్ రెడ్డి



A. Revanth Reddy
Chief Minister of Telangana

తేదీ: 19-09-2025

శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు,

మీకు హృదయ పూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలు. ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్రంలో ప్రజాపాలనలో భాగస్వామ్యం కావడానికి భగవంతుడు మీకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

మీ

(ఎ. రేవంత్ రెడ్డి)

శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు,
శాసనసభ సభ్యులు,
పటాన్ చెరు శాసనసభ నియోజకవర్గం.

Dr. B.R. Ambedkar Telangana State Secretariat, Hyderabad, Telangana - 500022, Telangana State, India
Ph: (91) 40 - 24422666, 24422999

**పటాన్ చేరు: సెప్టెంబర్ 19 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి జన్మదినం పురస్కరించమని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పనిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రత్యేక లేఖ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# హెూంగార్డ్ సిబ్బందికి రైన్ కోట్స్ ఉలెన్ జాకెట్స్ అందజేసిన

## మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 19(నివాస్ న్యూస్ )ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ శుక్రవారం రోజున మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూంగార్డ్ ఆఫీసర్స్ సిబ్బందికి డీజీపీ కార్యాలయం నుండి వచ్చిన రైన్ కోట్స్, ఉలెన్ జాకెట్స్ ఎస్పీ చేతుల మీదగా అందించడం జరిగింది.

ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ

హెూంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్.ఐ భాస్కర్, హెూమ్ గార్డ్ ఆఫీసర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# పులిమామిడి పీ.హెచ్.సీలో 24 గంటలు సేవలు అందించాలని

## పాలమూరు ఎం.పీ డీ.కే అరుణమ్మకు భాజపా నాయకులు మహేష్ గౌడ్.వినతి.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల పరిధిలోని పులిమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల సేవలను అందించాలని భాజపా నాయకులు మహేష్ గౌడ్ సి.అశోక్ కుమార్,ఎం.నరేష్ శుక్రవారం మహబూబ్ నగర్ ఎంపీ డీ.కే అరుణమ్మనుపులిమామిడిలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని 16 గ్రామాల ప్రజలకు కాన్పులతోపాటు,అత్యవసర సేవల నిమిత్తమై పులిమామిడిలో గల పీ.హెచ్.సి లో సేవలు వినియోగించుకునేందుకు కేవలం 12 గంటలు మాత్రమే అందుబాటులో ఉంటుందని మిగతా సమయంలో మూసివేస్తున్నారని అందుకుగాను 24 గంటల సేవలందించేందుకు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా ఉట్కూరు మండల కేంద్రానికి మంజూరైన అంబులెన్స్ ను నర్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేశారని ఉట్కూరు మండల కేంద్రంలో కూడా అంబులెన్స్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# కటింగ్ బాలు రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి. గోపాలం ఆధ్వర్యంలో, ఈనెల 14న మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ బాలికల ఎంపికలో కృష్ణ మండలం ముడుమల్ ఉన్నత పాఠశాల బాలికలు శిరీష, అంబిక, అక్షయ, త్రివేణి, వైశాలి పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన బాలికలను రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం కృష్ణ మండల కేంద్రంలో జరుగుచున్న మండల స్థాయి స్కూల్ గేమ్స్ యందు బాలికలను శాలువతో ఘనంగా సన్మానించి, అభినందించారు, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలికలు ఈనెల 21 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలికలను అందుకు కృషిచేసిన పిఈటి మీనా కుమారుని, కృష్ణ మండలం ఎంఈఓ నిజాముద్దీన్, బి.గోపాలం, ఉపాధ్యాయ బృందము, తల్లిదండ్రులు అభినందించారు.

# తెలంగాణ రాష్ట్రం నుంచి సీబీఐకి మరో కేసు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19**

ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఈ కేసుపై ఇప్పటికే విచారణ చేపట్టి కీలక ఆధారాలు సేకరించిన సిట్ కేసుకు సంబంధించి పలువురిని విచారించిన సిట్ ఇప్పటికే కాళేశ్వరం కేసుని సీబీఐకి అప్పగించిన ప్రభుత్వం తాజాగా ఫోన్ ట్యాపింగ్ కేసును కూడా సెంట్రల్ ఏజెన్సీ సీబీఐకి అప్పగించే ఆలోచనలో తెలంగాణ సర్కార్.

# చోప్రా.భద్రకాళి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ .





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని ఎదులాపురం నందు చనిపోయినా చోప్రా.భద్రకాళి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం 5000 రూపాయిలు అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ .

# సీఎం సహాయ నిధి - పేదల ఆరోగ్యానికి తోడ్పాటు

## -లబ్ధిదారులకు రూ. 5,79,500/- విలువ గల చెక్కులు పంపిణీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్



పటాన్ చేరు: సెప్టెంబర్ 19 (నివాస్ న్యూస్ ప్రతినిధి)పేదల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్) నిజమైన సంజీవనిగా మారిందని పటాన్చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన నివాసంలో 11 మంది లబ్ధిదారులకు రూ. 5,79,500/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్యం కాపాడటం, పేదలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి నిజమైన వరప్రసాదం, ఇప్పటి వరకు వందలాది కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయన్నారు. ప్రతి అర్హుడికి సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తాను" అని పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ "ఈ ఆర్థిక సహాయం మా కుటుంబానికి పెద్ద ఊరటను ఇచ్చిందని, చికిత్స ఖర్చుల భారాన్ని తగ్గించినందుకు శ్రీనన్న కి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు" తెలిపారు.

# సెప్టెంబర్ 29 న బతుకమ్మ, అక్టోబర్ 2 న దసరా,జమ్మి పూజ,రావణదహన కండ కార్యక్రమం



రామచంద్రపురం: సెప్టెంబర్ 19 (నివాస్ న్యూస్ ప్రతినిధి) ఈరోజు రామచంద్రపురం డివిజన్ మందుముల శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు,ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్,గ్రామ పురోహితులు బాలకృష్ణ పంతులు, వారి సభ్యులు ఏర్పాటు చేసిన బతుకమ్మ,దసరా,జమ్మి పూజ,రవాణాదహనకండ కొరకు తేదీలను ఖరారు చెయ్యడానికి గ్రామ పెద్దలు,అన్ని కులస్తుల పెద్దల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి,అందరి సమక్షంలో,అందరి అంగీకారంతో సెప్టెంబర్ 29 న బతుకమ్మ సాయంత్రం 05:30 గంటలకు, అక్టోబర్ 2 న దసరా,జమ్మి పూజ సాయంత్రం 05:35 నిమిషాలకు,రావణదహన కండ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు,అన్ని సంఘాల కులస్థులు.

# తెలంగాణలో జూడోకు ఎంతో ఆదరణ

## నేషనల్ జూడో చాంపియన్షిప్ పోస్టర్ ఆవిష్కరించిన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ క్రీడా శాఖ అందిస్తున్న ప్రోత్సాహక విధానాలతో అనేక జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించడానికి అనేక జాతీయ ఫెడరేషన్లు ముందుకు వస్తున్నాయని తెలంగాణ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. నవంబరు 3తేదీ నుండి 7తేదీ వరకు కే వి ఆర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించబోయే సబ్ జూనియర్ నేషనల్ జూడో చాంపియన్ షిప్ ఫర్ బాయ్స్ అండ్ గర్ల్స్ 2025 పోస్టర్ ను రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ :

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్పిస్తోన్న క్రీడా ప్రోత్సాహక విధానాలతో అనేక జాతీయ క్రీడా ఫెడరేషన్లు పలు జాతీయ అంతర్జాతీయ పోటీలు నిర్వహించడానికి హైదరాబాదును వేదికగా ఎంచుకుంటున్నారని అన్నారు. ఒలంపిక్ క్రీడా ఆయన జూడో కు తెలంగాణలో ఎంతో ఆదరణ ఉందని జూడో పోటీలు నిర్వహించడం వల్ల ఔత్సాహిక క్రీడాకారుల్లో ఉత్సాహం వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జితేందర్ రెడ్డి శివసేనారెడ్డి తోపాటు స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి తెలంగాణ జూడో అసోసియేషన్ చైర్మన్, మరియు తెలంగాణ సహకార ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జూడో అసోసియేషన్ అధ్యక్షులు బి కైలాస్ యాదవ్ ఉపాధ్యక్షుడు జి రమాదేవి జి రామ్ లక్ష్మణ్ కోశాధికారి రవీందర్ టెక్నికల్ కమిటీ చైర్మన్ సిహెచ్ రాము సభ్యులు నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సచివాలయం ఉద్యోగులకు తాగునీటి కష్టాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19**

తాగునీటి కోసం సచివాలయం ఉద్యోగుల నుండి డబ్బులు వసూలు తెలంగాణ సచివాలయంలో ఏడాది క్రితం చెడిపోయిన వాటర్ ప్యూరిఫైయర్లు.. ప్రైవేటు వ్యక్తుల నుండి వాటర్ క్యాన్స్ కొనుగోలు చేస్తున్న అధికారులు సచివాలయంలో వాటర్ క్యాన్స్ డబ్బుల కోసం ఉద్యోగుల నుండి నెలకు 300 నుండి 400 రూపాయలు వసూలు చేస్తున్న సెక్షన్ ఆఫీసర్లు ప్రభుత్వం నుండి వస్తున్న మెయింటైనెన్స్ డబ్బులు ఏం చేస్తున్నారని ఉద్యోగుల ఆగ్రహం వాటర్ క్యాన్స్ కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం నుండి బిల్లులు వసూలు చేస్తున్నా కూడా తమ నుండి డబ్బులు వసూలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సచివాలయం ఉద్యోగులు

## సంగారెడ్డి జైలులో గంజాయి దొరక్క ఖైదీల వీరంగం




**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19**

గాజు పెంకులతో ఒళ్ళంతా గాట్లు పెట్టుకుని, అవే గాజు పెంకులు మింగి ఆత్మహత్య చేసుకుంటామని బెదిరింపులు సంగారెడ్డి జిల్లాలోని జైలుకు హత్యాయత్నం కేసులో రిమాండ్ ఖైదీలుగా వచ్చిన ఇద్దరు నిందితులు గంజాయి బానిసలుగా జైలుకు వచ్చి, గోడ గడియారం బ్యాటరీ, పెన్ను మూతను మింగేసి, గాజు పెంకులు తిన్నామని కడుపు నొప్పిగా ఉందని జైలు అధికారులకు తెలిపిన ఖైదీలు దీంతో వారిని సంగారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యం చేసుకునేందుకు నిరాకరించి, వైద్యులను, సిబ్బందిని దూషించడంతో వారిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన జైలు అధికారులు ఉస్మానియా ఆసుపత్రిలో మరింత గొడవ చేస్తూ, ఆసుపత్రి మంచాన్ని విరగొట్టి, విరిగిన మంచం ముక్కతో అద్దాలు పగలకొట్టి, దగ్గరికి వస్తే గాజు పెంకులు మింగేస్తామని, వైద్యులను, పోలీసులను బెదిరించిన ఖైదీలు వారి మానసిక పరిస్థితి బాగాలేదని ఎర్రగడ్డ ఆసుపత్రికి తరలించగా, మానసిక పరిస్థితి బాగానే ఉందని తెలియడంతో గాంధీ ఆసుపత్రికి తరలించిన పోలీసులు ఎట్టకేలకు గాంధీ ఆసుపత్రిలో ఎక్స్‌రే తీసి, గడియారం బ్యాటరీ, పెన్ను మూత మింగేశారని తేల్చి, వైద్యం చేసి డిశ్చార్జ్ చేసిన ఆసుపత్రి సిబ్బంది గంజాయికి బానిసలుగా మారి నిత్యం ఏదో ఒక నేరం చేస్తుంటారని, వారిని అదుపు చేయడం చాలా కష్టమవుతుందని వాపోతున్న జైలు అధికారులు.

## కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు కాదు సీఎం రేవంత్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తాజాగా ఎం.ఎల్.ఎ.ల పార్టీ మార్పుపై కీలక వ్యాఖ్యలు చేశారు. కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు కాదని, ఇవాళ కూడా చాలామందికి కండువాలు కప్పానని వెల్లడించారు. కప్పిన కండువాలో ఏముందో వారికి తెలియదని, ఎవరింటికైనా వెళ్తే ఏ భోజనం పెడతారో ఎలా తెలుస్తుందని అన్నారు. బి ఆర్ ఎస్. ఫిర్యాదు చేసిన ఎం.ఎల్.ఎల వేతనాల నుంచి రూ.5 వేలు ఇప్పటికీ బీఆర్ఎస్‌కే వెళ్తున్నాయి అన్నారు.

## జగన్ కు బిగ్ షాక్”




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19 చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ ఎమ్మెల్సీలు టీడీపీలో చేరిన కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, మర్రి రాజశేఖర్. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు

## మరొకరి వద్ద భర్త. మద్యానికి బానిసైన భార్య చివరికి ఆత్మహత్య



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19**

హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ చెరువు కట్ట వద్ద చోటు చేసుకున్న విషాద ఘటన పది సంవత్సరాల క్రితం సాయి కుమార్ (33)ను వివాహమాడిన పొల్ల భవాని (28) వీరికి ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉండగా.. మద్యానికి బానిస అయిన భవాని ఇంటి సమస్యలు, మద్యానికి బానిసవ్వడం వల్ల.. తరచూ భార్యభర్తల మధ్య గొడవలు చివరికి తాను కలిసి ఉండలేనంటూ.. మరో వ్యక్తి వద్ద ఉంటానని వెళ్లిపోయిన భర్త తట్టుకోలేక.. మనస్థాపానికి గురై, మరింత మద్యం సేవించడం మొదలెట్టిన భవాని ఈ క్రమంలోనే.. చనిపోతున్నానని భర్తకు మెసేజ్ చేసి సరస్సులోకి దూకి ఆత్మహత్య.

## ఏపీలో బంగారు గనుల తవ్వకం షురూ జొన్నగిరి గని నుంచి ఏటా 750 కిలోల బంగారం ఉత్పత్తి!


**దేశ బంగారం ఉత్పత్తి మ్యాప్‌లో చేరనున్న ఆంధ్రప్రదేశ్**
**కర్నూలు జిల్లా జొన్నగిరిలో డెక్కన్ గోల్డ్ మైన్స్ గని సిద్ధం**
**దేశంలో బంగారం వెలికితీయనున్న తొలి ప్రైవేట్ కంపెనీగా రికార్డు**
**రాష్ట్ర ప్రభుత్వ అనుమతులు రాగానే ఉత్పత్తి ప్రారంభం**
**పసిడి దిగుమతుల భారం తగ్గే అవకాశం**




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19**

భారతదేశ బంగారం ఉత్పత్తి పటంలో ఆంధ్రప్రదేశ్ త్వరలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోనుంది. కర్నూలు జిల్లాలోని జొన్నగిరిలో డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ (డీజీఎంఎల్) అభివృద్ధి చేసిన గని నుంచి త్వరలోనే పసిడి వెలికితీత ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చితే దేశంలో గనుల నుంచి బంగారం ఉత్పత్తి చేయనున్న తొలి ప్రైవేట్ రంగ సంస్థగా డెక్కన్ గోల్డ్ మైన్స్ చరిత్ర సృష్టించనుంది. ఈ కీలక విషయాన్ని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ హనుమ ప్రసాద్ ఢిల్లీలో జరిగిన సీఐఐ సదస్సులో స్వయంగా వెల్లడించారు. జొన్నగిరి ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతులు ఈ ఏడాది జూన్-జులై నెలల్లోనే కేంద్రం నుంచి లభించాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నుంచి మరికొన్ని అనుమతులు రావాల్సి ఉందని, అవి కూడా పూర్తయితే వెంటనే ఉత్పత్తి ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. తమ అంచనాల ప్రకారం జొన్నగిరి గని నుంచి తొలినాళ్లలో ఏటా 750 కిలోల బంగారం ఉత్పత్తి చేయవచ్చని డీజీఎంఎల్ భావిస్తున్నట్లు ప్రసాద్ వివరించారు. రానున్న రెండు, మూడేళ్లలో ఈ ఉత్పత్తిని 1,000 కిలోల స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో ఏటా కేవలం 1.5 టన్నుల బంగారం మాత్రమే ఉత్పత్తి అవుతోంది. దీంతో, ఏటా సుమారు 1,000 టన్నుల పసిడిని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. దీనివల్ల భారీగా విదేశీ మారక ద్రవ్యం ఖర్చవుతోంది. ఈ నేపథ్యంలో జొన్నగిరిలో ఉత్పత్తి పూర్తి స్థాయిలో మొదలైతే, దేశీయంగా బంగారం లభ్యత పెరిగి దిగుమతుల భారం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## ప్లాస్టిక్ రహిత ఏపీ కోసం కృషిడిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19**

ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు త్వరలో యాక్షన్ ప్లాన్: పవన్ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పౌరులను భాగస్వామ్యం చేస్తున్నాం ప్లాస్టిక్ నియంత్రణలో ప్రజలు ముందుకు రావాలిపవన్ మన జీవితాల్లో ప్లాస్టిక్ ఓ భాగం అయిపోయింది: పవన్ కల్యాణ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలపై దృష్టిసారిస్తాం: పవన్ కల్యాణ్ తిరుమలలో క్రమశిక్షణతో ప్లాస్టిక్ నిషేధం అమలు అవుతోంది ప్లాస్టిక్ నియంత్రణ రాజకీయ నేతల నుంచే ప్రారంభం కావాలి ఫ్లెక్సీల వాడకం విచ్చలవిడిగా పెరిగిపోయింది: పవన్ కల్యాణ్ ఏ చిన్న కార్యక్రమమైనా ఫ్లెక్సీలు ఏర్పాటుచేస్తున్నారు: పవన్

## బతుకమ్మ చీరలకు కేటాయించిన శ్రద్ధ విద్యా - వైద్య రంగానికి ఎందుకు లేదు?

**పేద విద్యార్థుల భవిష్యత్తు చీకటిలోకి నెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.**
**విద్యా - వైద్య రంగాలను నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.**
**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.**
**రియంబర్స్మెంట్ ఫీజుల ఆలస్యం విద్యార్థుల కలలను అడ్డుకుంటోంది.**
**స్కాలర్షిప్ లభించక సర్టిఫికెట్లు కూడా కోల్పోతున్న విద్యార్థులు.**
**హాస్టళ్లకు సొంత భవనాలు లేక విద్యార్థుల వసతి అసురక్షితం.**
**పౌష్టికాహారం, తాగునీటి లేమితో ఇబ్బందులు పడుతున్న హాస్టల్ విద్యార్థులు.**
**ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది, ఔషధాల కొరతం పేదలకు నరకయాతన.**
**విద్య - వైద్య రంగల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు డిమాండ్.**
**నిర్లక్ష్యం కొనసాగితే ఉద్యమాలు తప్పవని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ హెచ్చరిక.**

మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 19(నివాస్ న్యూస్):సిపిఐ ఎంఎల్ న్యూడెమో పార్టీ కార్యాలయంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యా రంగ సమస్యలపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, పేద విద్యార్థుల భవిష్యత్తు చీకటిలో మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీపై ఎంత శ్రద్ధ చూపుతుందో, అంత శ్రద్ధ విద్యా – వైద్య రంగాలపై చూపడం లేదు అని అన్నారు. రియంబర్స్మెంట్ ఫీజులు, స్కాలర్షిప్‌లు నెలల తరబడి విడుదల చేయక విద్యార్థులను కష్టాల్లోకి నెట్టేస్తున్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు చదువు ఒకే ఆయుధం. కానీ ఈరోజు పరిస్థితులు చూస్తే చదువు కంటే అప్పులు, నిరాశలు ఎక్కువయ్యాయి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువు పూర్తి చేసుకుని ఒక కళాశాల నుండి మరో కళాశాలకు మారాలనుకునే విద్యార్థులను కాలేజీ యాజమాన్యం మీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ రాలేదు డబ్బులు కట్టి సర్టిఫికెట్లు తీసుకో పోమని వేధిస్తున్నారు అని తెలిపారు. ఫీజులు చెల్లించలేని పరిస్థితిలో పేద విద్యార్థులు తమ సర్టిఫికెట్లు కూడా పొందలేక ఫీజు కట్టలేక మధ్యలోనే చదువులు ఆపాల్సిన దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. "పేద పిల్లల భవిష్యత్తును ఇలా తాకట్టు పెట్టిన ప్రభుత్వం, తల్లిదండ్రుల ఆవేదనను కనీసం గమనించడం లేదు. పేదరికం వల్లే వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులు వదిలేస్తున్నారు. ఇది సమాజానికి ప్రమాదకరం" అని హెచ్చరించారు. హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని దేవేందర్ గమండిపడ్డారు. హాస్టళ్లకు సొంత భవనాలు లేవని, అద్దె భవనాల్లో విద్యార్థులు అతి కష్టాలతో




ఉంటున్నారని వివరించారు. సురక్షితమైన నీరు, ఆరోగ్యకరమైన ఆహారం, పాఠశాలలకు సౌకర్యవంతమైన రవాణా లేకపోవడం వల్ల పేద విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "సొంత భవనం లేక ఇబ్బందులు పడుతున్న హాస్టళ్లకు తక్షణమే నిధులు కేటాయించి శాశ్వత భవనాలు నిర్మించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. వైద్యరంగంలోనూ అదే పరిస్థితి నెలకొన్నదని, పేదల ఆరోగ్యాన్ని కాపాడే బదులు ప్రభుత్వ ఆసుపత్రులు సిబ్బంది కొరతతో, ఔషధాల కొరతతో వాడుకలో లేవని మండిపడ్డారు. "ప్రతి గ్రామానికి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి. వైద్య సదుపాయాలు అందరికీ హక్కు" అని ఆయన అన్నారు. ప్రభుత్వం తక్షణమే విద్యారంగం, వైద్యరంగం, హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని గట్టిగా డిమాండ్ చేశారు. లేకపోతే పిడిఎస్యు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు నవీన్, విక్రమ్, పవన్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు బ్యాడ్‌న్యూస్ ఈ సారి బతుకమ్మ కానుక లేనట్లే అర్హులు వీరే

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19**

బతుకమ్మ పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు దసరా కానుకగా చీరలు పంపిణీ చేయనుంది. అయితే ఈసారి రేషన్ కార్డు ఉన్న మహిళలకు పంపిణీ చేయకుండా.. కేవలం మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్న వారికి మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒక్కో సభ్యురాలికి రెండేసి చీరలు ఇవ్వనున్నట్టు అధికారికంగా ప్రకటించబడింది. ఒక్కో చీర రూ.800 ఉండగా.. రెండేసి చీరలు కావునా రూ.1600 వరకు మహిళలకు కానుకగా ఇవ్వనుంది ప్రభుత్వం. గత ఏడాది రేషన్ కార్డు ఉన్న మహిళలు కూడా ఈ కానుక పొందగా.. ఈసారి మాత్రం వారిని పక్కన పెట్టడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా పల్లెటూర్లలో, పట్టణాల వార్డులలో అనేక మహిళలు రేషన్ కార్డు ఆధారంగా గతంలో చీరలు పొందారు. ఆ చీరలు నాసిరకంగా ఉన్నప్పటికీ.. చాలా మంది తీసుకున్నారు. ఇప్పుడు మాత్రం తమను పక్కనపెట్టడం అన్యాయమని మహిళలు ఆరోపిస్తున్నారు. మహిళా సంఘాల జాబితాలో లేని గృహిణులు, పేద కుటుంబాల వారు ప్రభుత్వాన్ని తమకూ చీరలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. "మేము కూడా పేదవారమే, రేషన్ కార్డు ఆధారంగా ఎన్నో సౌకర్యాలు ఇస్తున్నారు. అయితే బతుకమ్మ చీరల్లో మాకు తేడా ఎందుకు?" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం 'ఇందిరా మహిళా శక్తి' పేరుతో మహిళా సంఘాలకే పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. సిరిసిల్లలో తయారయిన చీరలు ఇప్పటికే జిల్లాలకు చేరుకున్నాయి. ఇప్పటికే కొన్ని ఏరియాల్లో పంపిణీ కూడా స్టార్ట్ అయింది. ఉమ్మడి నల్గొండ జిల్లా విషయానికి వస్తే.. యాదాద్రి, సూర్యాపేట వంటి జిల్లాల్లోని గోదాముల్లో నిల్వ ఉంచి.. అక్కడి




నుంచి మున్సిపాలిటీలు, మండలాల వారీగా పంపిణీ చేయనున్నారు.


ఇదిలా ఉండగా.. కామారెడ్డి పట్టణంలో ప్రత్యేక దృశ్యం కనిపించింది. బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని ట్రాన్స్ జెండర్ సమాజానికి కానుకలు అందించారు టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 20 మంది ట్రాన్స్ జెండర్లకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పండుగలో అందరినీ సమానంగా గుర్తించడం, వారికి గౌరవం ఇవ్వడం మన సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ వేడుక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. పండగ సంబరాల్లో భాగమయ్యే అవకాశం ఇచ్చినందుకు ఆనందం వ్యక్తం చేసిన ట్రాన్స్ జెండర్లు, ఈ సహకారం తమకు నమ్మకం, ఆత్మవిశ్వాసం కలిగించిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పంపరిలతా శ్రీనివాస్, జూలూరి సుధాకర్, చాట్ల వంశీ, తాటి లావణ్య ప్రసాద్, మామిడ్ల రమేష్, రంగా రమేష్ గౌడ్, బల్ల శ్రీనివాస్, కిరణ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి పోలవరం డయాఫ్రమ్ వాల్‌కు మళ్లీ రూ.1,000 కోట్లు ఖర్చు చేసే పరిస్థితి.

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

సెప్టెంబర్ 19 డిసెంబర్ 25 నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తిచేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా వంశధార వరకు నీళ్లు తరలించవచ్చు. రూ.960 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు 75 శాతం పూర్తయ్యాయి. అక్టోబర్‌లోనే అనకాపల్లి వరకు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి జలాలు తీసుకువస్తాం. రూ.1,425 కోట్లతో ఈ ప్రాజెక్టును పోలవరం కుడి కాలువతో అనుసంధానించాం. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకువచ్చాం. శ్రీశైలంలో నిల్వ చేసిన నీళ్లు సీమ, హంద్రీనీవా, గాలేరు - నగరికి తరలించాం. మల్యాల నుంచి కుప్పంకు హంద్రీనీవా జలాలు తరలించాం. దాదాపు 738 కిలోమీటర్ల మేర జలాలు



తరలించాం. పులివెందులలోని చెరువులకు కూడా నీళ్లు అందించాం. హంద్రీనీవా ప్రాజెక్టుపై ఇప్పటివరకు రూ.13 వేల కోట్లు ఖర్చు చేశాం. హంద్రీనీవా ద్వారా 40 టీఎంసీల నీళ్లు తరలించగలుగుతున్నాం. హంద్రీనీవా మార్గంలో 6 రిజర్వాయర్లు కూడా పూర్తి చేశాం. కుప్పంకు నీళ్లు తరలించి జలహారతి ఇవ్వడంతో నా జన్మ సార్థకమైంది. తుంగభద్ర ప్రాజెక్టులో దెబ్బతిన్న 33 గేట్ల మరమ్మతులు చేశాం. శ్రీశైలం స్పిల్‌వే రక్షణకు రూ.204 కోట్లతో టెండర్లు పిలిచాం, త్వరలో పూర్తిచేస్తాం. సోమశిల ప్రాజెక్టు మరమ్మతులు వచ్చే సీజన్‌కల్లా పూర్తిచేస్తాం సీఎం చంద్రబాబు

# శుక్రవారం రోజు ఏపీ కేబినెట్ భేటీ సమావేశం.


**మధ్యాహ్నం 1:45కి సమావేశం కానున్న ఏపీ కేబినెట్.**
**15 అంశాలు ఏజెండాగా ఏపీ కేబినెట్ సమావేశం.**




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19

ఆగస్టు 31లోగా అర్బన్ లోకల్ బాడీలు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, ఏపీ సి ఆర్ డి ఏ, రాజధాని ఏరియా మినహాయించి అనథరైజ్ గా నిర్మించిన భవనాలకు పినలైజేషన్ ప్రతిపాదనపై ఆమోదం. నాలా ఫీజు రద్దుకు సంబంధించి మున్సిపల్ అడ్మినిస్టేషన్? లోని వివిధ చట్టాలను సవరిస్తూ కేబినెట్? లో నిర్ణయం తీసుకునే ఛాన్స్. తాడిగడప మున్సిపాలిటీగా మార్చే డ్రాఫ్ట్ బిల్లుకు ఆమోదం తెలిపే ఛాన్స్. ఏపీ జీఎస్టీ బిల్-2025లో సవరణల ప్రతిపాదనలకు కేబినెట్?లో ఆమోదం. దసరాకు సొంతంగా ఆటో కలిగి నడుపుకునే వారికి రూ.15 వేల రూపాయలు ఇచ్చే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం.

# సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్‌కు ప్రమాదం




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19

హైదరాబాద్‌లో జరిగిన ఓ యాడ్ షూటింగ్‌లో జరిగిన ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ తారక్

# హైదరాబాద్ నేను ఒక సీఎంగా ఏపీ సీఎం చంద్రబాబును కలిశాను.



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19

చంద్రబాబును కలవడంలో ఎలాంటి దాపరికాలు లేవు. నేను నారా లోకేష్‌ను ఏమీ అనలేదు. నేను అన్న మాటలతో లోకేష్‌కు ఎలాంటి సంబంధం లేదు. లోకేష్‌ను చీకట్లో ఎందుకు కలిశారో కేటీఆర్ చెప్పాలి. లోకేష్ తమ్ముడిలాంటి వారని కేటీఆర్ అంటున్నారు. తమ్ముడిలాంటి వాడైతే కష్టంలో అన్నలా ఎందుకు వ్యవహరించలేదు. చంద్రబాబును జైలులో పెడితే హైదరాబాద్ రోడ్లపైకి జనం వచ్చారు. హైదరాబాద్ రోడ్లపైకి వచ్చిన జనాన్ని కేటీఆర్ ఎందుకు కొట్టించారు? తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

# ఎంపిపిఎస్ పాలకోయ తండా లో ముందస్తు బతుకమ్మ సంబురాలు

**తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి: హెచ్ ఎం వి. జ్యోతి**



నివాస్ న్యూస్ పాల్వంచ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాలకోయ తండా ఎంపిపిఎస్ పాఠశాలలో హెచ్ ఎం వి. జ్యోతి ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు,స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు రంగురంగుల తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం సాంప్రదాయ గీతాల నడుమ ఆటపాటలతో బతుకమ్మ చుట్టూ ఆడిపాడి సందడి చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, చిన్నారులు ఈ పండుగ ద్వారా సంప్రదాయాలను, సంస్కృతిని ఆచరించుకోవడం,అవగాహన కోసం ప్రోత్సహించడానికి ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించామని అన్నారు. పూల సువాసనలతో, పాటల హోరుతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంగా మారింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది స్థానిక మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు

# రైతులకు యూరియా అందించడంలో కేంద్రప్రభుత్వం విఫలం

**కేంద్రం మీద ఒత్తిడి తీసుకొచ్చి యూరియాను**
**తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలి**
**రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరరావు**
**బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు నామా**
**సైదులు, సిపిఎం మండల నాయకులు పిట్టల వెంకన్న**



మహబూబాబాద్ కురవి సెప్టెంబర్19(నివాస్ న్యూస్): రైతులకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సిపిఐ రైతు సంఘం అనుబంధ సంస్థ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరరావు, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు నామా సైదులు, సిపిఎం మండల నాయకులు పిట్టల వెంకన్న కన్నా లు అన్నారు. శుక్రవారం కొరివి మండలం బలపాల గ్రామంలో రైతులకు యూరియా ఇవ్వాలని గ్రామపంచాయతీ సెంటర్లో సిపిఐ సిపిఎం విఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం అనుబంధ సంస్థ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరరావు బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు నామా సైదులు సిపిఎం మండల నాయకులు పిట్టల వెంకన్న కన్నాలు మాట్లాడుతూ కేంద్రం నుండి యూరియా తెప్పించడంలో బిజెపి కేంద్ర మంత్రులు పూర్తిగా విఫలం చెందార ని, వరి పంట పొట్టకు వస్తున్న సమయంలో యూరియా కొరత ఏర్పడడంతో పంట దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాని అందించాలని తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బిజెపి ఎంపీలు ఉండి కూడా రైతు కష్టాలను తీర్చడంలో పూర్తిగా విఫలం చెందారని, ఇప్పటికైనా రైతులు ఇబ్బంది పడకుండా తక్షణమే యూరియాని అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కూడా కేంద్రం మీద ఒత్తిడి తీసుకొచ్చి యూరియాను తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని లేని పక్షంలో రెండు మూడు రోజులలో రైతులను సమీకరించి రైతులతో భారీ ధర్నా నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి రామ, గాని రవి, రేపాకుల పాపయ్య, మాజీ ఎంపీటీసీ బత్తుల వెంకన్న, సిపిఎం నాయకులు పున్న వెంకన్న, కేసరి లాలయ్య, రంగారావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ లిక్కర్ స్కాం కేసులో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, సూరత్, రాయ్‌పూర్, తంజావూరులో సోదాలు నిర్వహించిన ఈడీ అధికారులు.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19

ఇన్‌వాయిస్ ఇచ్చి జీఎస్టీ చెల్లించి మద్యం ముడుపులు బ్లాక్‌ను వైట్‌గా మార్చారని నిర్ధారణకు వచ్చిన ఈడీ. హైదరాబాద్ మహదేవ్ జ్యువెలరీ, చెన్నైలోని బంగారం షాప్‌లతో డేటా స్వాధీనం. త్వరలోనే కొంతమందికి నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచే అవకాశం. రూ.175 కోట్ల బంగారు నాణేలు కొనుగోలుపై ఈడీ ఆరా. సోదాల నివేదికను ఢిల్లీ పంపే పనిలో ఈడీ అధికారులు. స్వాధీనం చేసుకున్న డేటా, బ్యాంక్ లావాదేవీలను నిశితంగా పరిశీలిస్తున్న ఈడీ. లిక్కర్ కేసులో ఈడీ దర్యాప్తులో వెలుగులోకి కీలక విషయాలు. ఇటీవల ఢిల్లీలో ఈడీ, ఐటీ అధికారుల మధ్య చర్చలు. సిట్ మూడో ఛార్జ్‌షీట్ దాఖలు అంశంపై ఈడీ ఆరా. ఇటీవల సిట్ చీఫ్ రాజశేఖర్ బాబుతో ఈడీ అధికారుల భేటీ. మూడు ఛార్జ్‌షీట్‌లతో పాటు షెల్ కంపెనీల వివరాలు సీజ్ చేసిన స్థిర, చరాస్తుల వివరాలను సేకరించిన ఈడీ.

# తిరుమలలో ప్లాస్టిక్ రీ సైక్లింగ్ యూనిట్ ప్రారంభం!




తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19

తిరుమలలో ప్లాస్టిక్ రీ సైక్లింగ్ యూనిట్ను ప్రారంభించారు. ఈ మేరకు Reklaim Ace యంత్రం పనితీరును అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి పరిశీలించారు. భక్తులు టెట్రా ప్యాక్స్, స్నాక్స్ ప్యాకెట్లు ఇందులో వేయొచ్చు. ఇందుకోసం యు పి ఐ ద్వారా లాగిన్ అయ్యి కోడ్ స్కాన్ చేయాలి. ప్లాస్టిక్ ఇచ్చినవారికి రూ. 5 లభిస్తాయి.

# మహిళల హక్కులకై పోరాడాలి

**అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం వెస్ట్ మండల 2వ మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. దీప...**




హనుమకొండ రాంనగర్ తేదీ,19/09/2025. నివాస్ న్యూస్ ప్రతినిధి:- మహిళల హక్కులకై పోరాడాలి,,, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం వెస్ట్ మండల 2వ మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. దీప వెస్ట్ మండలం పరిధిలో ఉన్న కార్పొరేషన్ డివిజన్లలో మహిళలు ఎదుర్కొంటున్నట బహుముఖ సమస్యలపై అధ్యయనం చేసి ఆందోళన, పోరాటాలు నిర్వహించాలని దీప అన్నారు, ఈరోజు ఐద్వా మండల నాయకురాలు జే అరుణ ,రాధిక అధ్యక్షతన జరిగిన వెస్ట్ మండల ఐద్వా 2వ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన దీప మాట్లాడుతూ,,, పాలకవర్గాలు మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు అప్పటికి ఆచరణలో మాత్రం శూన్యం మహిళలపై, పసి పిల్లలపైఅత్యాచారాలు చేస్తున్నటువంటి రాక్షస ప్రవృత్తిపై చర్యలు తీసుకోకుండా ఉదారంగ వ్యవహరిస్తున్నారని, పాలకవర్గాల పై మండిపడ్డారు. దీనికి పరిష్కారం మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో సమాజాన్ని చైతన్యవంతం చేయాలని, ఆడపిల్లకి యావత్ భారత సమాజం అండగా ఉండే రకంగా కృషి చేయాలని మహిళ లోకానికి పిలుపునిచ్చారు. ప్రత్యేకించి ఇటీవల అత్యాచార జరిగిన బాధితులకు మతం మసుగుని రుద్దే నీచ సంస్కృతి వచ్చిందని, ఇదిమహిళాలోకం సిగ్గుతో తలదించుకోవాలా? పోరాడాలా? అని తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, అందుకు ఐద్వా మహిళలు అందరినీ చైతన్యపరిచి బాధితులకు న్యాయం జరిగేంతవరకు పోరాడాలని,మరోవైపు సమాజాన్ని చైతన్యవంతం చేయాలని దీప మహిళా లోకానికి పిలుపునిచ్చారు. అదేవిధంగా శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐద్వా దృష్టి సారించాలని, హనుమకొండ వెస్ట్ మహిళా నాయకత్వాన్ని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులు మహిళల శ్రమ దోపిడీ చేసేటువంటి విధానాన్ని ప్రభుత్వం ప్రోత్సహించడం దురదృష్టకరమైన విషయమని,శ్రామిక మహిళలందరిని ఐద్వా కమిటీ చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. పని ప్రదేశాలలో మహిళలకి సంబంధించిన అన్ని రకాల సౌకర్యాలను, రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మహిళల చైతన్యం పైనే సమాజ అభివృద్ధి ఆధారపడి ఉంటుందని అన్నారు. అనంతరం 17 మందితో హనుమకొండ వెస్ట్ మండల ఐద్వా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ.. వెస్ట్ మండలం అధ్యక్షురాలు కె .రాధిక వెస్ట్ మండల ఐద్వా ప్రధాన కార్యదర్శి ఎం. ఉమా ఉపాధ్యక్షురాలు జే అరుణ, జి స్వప్న, ఎం శృతి . సహాయ కార్యదర్శిగా ఎం మంజుల, జి మానస మొత్తం 17 మందితో వెస్ట్ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్లు ఎం ఉమా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా). హనుమకొండ వెస్ట్ మండల కార్యదర్శి....

# వర్షపు నీటితో రోడ్లు జలమయం - అనారోగ్యులకు వైద్య సాయం ఎ రహదారుల తాత్కాలిక మూసివేత....





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

నాగారం మున్సిపాలిటీలో ఇంటి ప్రహరిగోడ కొట్టుకుపోయింది – కుటుంబం సురక్షిత ప్రాంతానికి తరలింపు వర్షపు నీటితో రోడ్లు జలమయం – అనారోగ్యులకు వైద్య సాయం ఎ రహదారుల తాత్కాలిక మూసివేత. నాగారం మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాలు కురుస్తుండటంతో పలు కాలనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. వరద ఉధృతి వల్ల లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు.

ఇంటి ప్రహరిగోడ కూలిన ఘటన:

విజయపురి కాలనీలో నాళా ఒడ్డున ఉన్న ఓ ఇంటి ప్రహరిగోడ పునాదులు వరద నీటి తీవ్రతకు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇంటి నిర్మాణం క్షణాల్లో కూలిపోయే పరిస్థితి ఏర్పడటంతో, మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు వేగంగా స్పందించి, ఆ కుటుంబాన్ని వారి సామగ్రితో పాటు సురక్షిత ప్రాంతానికి తరలించారు.

అరవింద్ నగర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి వైద్యం:

అరవింద్ నగర్ కాలనీలో వరదనీరు రోడ్డుపైకి పొంగి ప్రవహించడంతో, అక్కడ నివసిస్తున్న ఓ వ్యక్తి అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే స్పందించి, ఆటో రిక్షా ద్వారా సమీప ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందించారు.

రోడ్డు మూసివేత:

రాంపల్లి – చర్లపల్లి మార్గంలో గల ప్రధాన నాళా మీదుగా నీటి ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ప్రమాదాలను నివారించేందుకు మున్సిపల్ అధికారులు ఆ రహదారిని తాత్కాలికంగా మూసివేశారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని సూచించారు.

ఎస్. ఎన్ఓ నివాస కేంద్రం పేరు లొకేషన్ ఇన్‌చార్జ్ పేరు

1 అరవింద్ నగర్ కమ్యూనిటీ హాల్ -. అనిల్ కుమార్ (వార్డ్ ఆఫీసర్)

2 రాచా రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ వంశీఎాష్ ఠాకూర్ (బిల్ కలెక్టర్ )

3 గొడుమకుంట వార్డ్ ఆఫీస్ వంశీఎాష్ ప్రసాద్ (బిల్ కలెక్టర్ )

4 బొగరం వార్డ్ ఆఫీస్ పి. రవీంద్రనాథ్ (బిల్ కలెక్టర్ )

5 కరీంగూడా వార్డ్ ఆఫీస్ బి. ధర్మారెడ్డి ఆర్ ఐ

6 రాంపల్లి దయారా వార్డ్ ఆఫీస్ బి. ధర్మారెడ్డి ఆర్ ఐ

7 ఎస్సీ కమ్యూనిటీ హాల్ రాజ్ కుమార్ (బిల్ కలెక్టర్ ), రమేష్ (బిల్ కలెక్టర్ )

ప్రజలకు మున్సిపల్ అధికారుల విజ్ఞప్తి:

వర్షం ప్రభావితుల కోసం ఏర్పాటు చేసిన అత్యవసర నివాస కేంద్రాల్లో బాధితులకు తక్షణ అవసరాలపై పూర్తి దృష్టి సారించారు. ప్రస్తుతానికి భోజన సదుపాయాలు, శుద్ధమైన మంచి నీరు, మరియు ఇతర ప్రాథమిక అవసరాలను అక్కడే అందించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు.

ప్రతీ కేంద్రంలో వాలంటీర్లు, వార్డ్ సిబ్బంది నియమితులయ్యారు. వర్ష ప్రభావితులు అవసరమైన సాయం కోసం నివాస కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హెచ్ పి సి ఎల్ లో భారీ పేలుడు




విశాఖ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19

విశాఖ గాజువాకలో ఘోరం జరిగింది. హెచ్ పి సి.ఎల్ ప్లాంట్లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఆరాయుఎఫ్ సైట్లో కంప్రెసర్ లీక్ అవ్వడంతో ఒక్కసారిగా మంటలంటుకున్నాయి. దీంతో ఉలిక్కిపడ్డ కార్మికులు షెడ్ నుంచి భయంతో బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

# అవినీతిపై ఉక్కు పాదం

## ప్రజా ధర్మ పార్టీ ఉద్యమం

**హైదరాబాద్ ప్రతినిధి, నివాస్ న్యూస్ (సెప్టెంబర్ 19 ):**

తెలంగాణలో రాజకీయ వేదికలు ఇవాళ ప్రజాసేవా వేదికలు కాకుండా జెండాల బజార్ గా మారాయి.

ఒకరు కుల జెండా, మరొకరు మత జెండా, ఇంకొకరు అగ్రవర్ణాల ఆధిపత్య బోర్డులతో ప్రజల్ని మోసగిస్తున్న వైనం స్పష్టమవుతోంది.

కానీ ఫలితం మాత్రం ఒక్కటే – ప్రజల భవిష్యత్తు చీకటిలో మగ్గిపోవడం.

ఈ చీకటిని తొలగించేందుకు సూర్యుడిలా ఉదయిస్తున్నది ప్రజా ధర్మ పార్టీ.

ప్రజా ధర్మ పార్టీ సందేశం:

ఇది ఒకరి పార్టీ కాదు అందరి పార్టీ.

కుల, మత, వర్గ, ప్రాంత భేదాలకు తావులేని వేదిక.

విద్య, వైద్యం, ఉపాధి అందరికీ సమాన హక్కు.

అవినీతి అనే రాక్షసిని మూలాలతో సహా అంతం చేయడమే ధ్యేయం.

వేమన హెచ్చరిక:

"కులమనే గోడలు కూల్చి మతమనే చీకట్లు తొలగించి,
అందరినీ మానవులుగా చూడని రాజకీయం ఏం పనికిరాదు."

శ్రీశ్రీ గళం

"మావోయే మార్గమని కాదు నీది నాదినిదే మార్గమని కాదు
సమాజమంతటికీ న్యాయం చేసే మార్గమే మనది."

ఈ స్వరాలే నేటి ప్రజా ధర్మ పార్టీకి మార్గదర్శనం.

ప్రజా ధర్మ పార్టీ ధ్యేయం

రాజకీయాలు కుటుంబాల ఆస్తి కాదు, కులాల ఆధిపత్యం కోసం కూడా కాదు.

ప్రతి అవినీతి అధికారిని బట్టబయలు చేసి, ప్రజల డబ్బు దోచేవారిని ప్రజల ముందు నిలదీసే శక్తి – ప్రజా ధర్మ పార్టీ.

ఢిల్లీకి ఆమ్ ఆద్మీ పార్టీ ఇచ్చిన అవినీతి వ్యతిరేక ఉదయం, ఇప్పుడు తెలంగాణలో ప్రజా ధర్మ పార్టీ రూపంలో పునరావృతమవుతోంది.

చుంచు కుమార్ పిలుపు

"దేశంలో అధర్మం నడుస్తోంది. ఇప్పుడు ధర్మయుద్ధం తప్పనిసరి.
ప్రజల అండదండలతో – ప్రజా ధర్మ పార్టీనే అవినీతిని రూపుమాపే శక్తిస్వరూపం."



"ఎన్నో పార్టీలు వచ్చినా అవన్నీ 'నేనే' అని గర్వించుకున్నా
ప్రజా ధర్మ పార్టీ తర్వాతే 'నేను' అని చెప్పగలిగే పార్టీగా నిలుస్తుంది."

తెలంగాణలో విద్యా- వైద్యమే ప్రజల అసలు హక్కులు, అవి అందరికీ అందుబాటులోకి రావాలని, సమాన హక్కులతో జీవించగల సమాజాన్ని నిర్మించడమే ప్రజా ధర్మ పార్టీ మహోన్నత లక్ష్యం. అవినీతి వ్యతిరేక పోరాటానికి విద్యార్థులు, మేధావులు, ప్రజా ప్రతినిధులు కలసి ప్రత్యేక ఉద్యమంగా నిలవాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ పిలుపునిచ్చారు.

# హనుమకొండలో ...!

# సెయింట్ గాబ్రియెల్ ఫీజుల అరాచకాలు

## సేవ ముసుగులో కార్పొరేట్ దందాలు

## విద్యార్థుల భవిష్యత్తుకు తీరని కష్టాలు

**హనుమకొండ, నివాస్ న్యూస్ (సెప్టెంబరు 19):**

"గురువుగానీ, పాఠశాలగానీ ధనార్జన కై కాదురా సోదరా
విద్యా సేవ అనగ గుణముల పంచడమే గదురా" – వేమన

కానీ ఈ వేమన మంత్రం నేడు వమ్మైపోతోందనే తల్లిదండ్రుల ఆవేదన హనుమకొండ వీధులన్నింటా వినిపిస్తోంది.

సెయింట్ గాబ్రియెల్ హైస్కూల్‌లో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.

"మేము పిల్లల కోసం ప్రాణాలు పణంగా పెట్టి సంపాదించిన డబ్బంతా ఫీజుల పేరిట వసూలు చేస్తున్నారు.

అది సరిపోకపోతే బలవంతపు ఒత్తిడులు, అవమానాలు, పరీక్షలు రాయనీయని అణచివేతలు చేస్తున్నారు.

ఇది విద్యా సేవా? లేక కార్పొరేట్ వసూళ్లా?" అంటూ తల్లిదండ్రుల ప్రశ్న.

సమస్య ఏంటి?

సాధారణ మధ్యతరగతి తల్లిదండ్రులు రెండు ఉద్యోగాలు చేసి ఫీజులు కడుతున్నా, గౌరవం మాత్రం ఇవ్వడం లేదని ఆరోపణలు.

కొందరిని బహిరంగంగా అవమానించడం, విద్యార్థులను నిలబెట్టడం, మానసిక ఒత్తిడికి గురిచేయడం.

పరీక్ష రాయనీయకుండా అడ్డుకోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు గండిపడే పరిస్థితి.

"డబ్బే మానం – మనసే లేని సమాజం
జ్ఞానదీపం ఆర్పే విద్యాలయం
ఇది సేవా? లేక వ్యాపారం?"– శ్రీశ్రీ గళం తల్లిదండ్రుల నోటి మాటగా మారింది.

తల్లిదండ్రుల డిమాండ్

వెంటనే మండల విద్యా అధికారి, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ జరగాలి.

ఫీజుల నిర్మాణం స్పష్టంగా పబ్లిక్ చేయాలి.

తల్లిదండ్రుల సమస్యలు వినే ప్రత్యేక ఫోన్ నంబర్లు, గ్రీవెన్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలి.




పాఠశాల మేనేజ్‌మెంట్‌పై శిక్షా చర్యలు తప్పనిసరి.

ఎందుకు ఆవేదన పెరుగుతోంది?

సేవా ముసుగులో, మైనారిటీ విద్యా సంస్థ అని నమ్మకం పెంచుకుని పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులు నేడు మోసపోయామంటూ విలపిస్తున్నారు. విద్యకు బదులుగా డబ్బు కోసం చేసే వేట విద్యార్థుల మనసులను తినేస్తోంది. పేద కుటుంబాల పిల్లలు చదువు మానేయాల్సిన పరిస్థితి సమాజంలో అసమానతలను మరింత పెంచుతోంది.

సమాజం మేల్కొనాల్సిన సమయం

"విద్య ధనమైతే సమానత్వం గగనమవుతుంది
సేవ వాణిజ్యమైతే సమాజం శూన్యమవుతుంది"

ఇది ఒక్క స్కూల్ సమస్య కాదు – మొత్తం విద్యా వ్యవస్థలోకి ప్రవహిస్తున్న కార్పొరేట్ ప్రవాహం.

విద్యార్థుల కన్నీళ్లు తుడవాలంటే అధికారులు జోక్యం తప్పనిసరి.

పిల్లల భవిష్యత్తు మానవత్వం – సమానత్వం మీద నిలబడాలి కానీ, వసూళ్ల రాకాసి పంజాలలో కాదు.

# యూరియాపై ఎన్ని గంటలైనా చర్చిద్దాం అచ్చం నాయుడు సత్యనారాయణ

### ప్రభుత్వం పారిపోవడంలేదు.. రైతుకోసం ఎవరేం చేశారో తేల్చేద్దాం
### మంత్రి అచ్చెన్న స్పష్టీకరణ.. ఇప్పుడే..ఇక్కడే చర్చించాలన్న వైసీపీ

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19**

యూరియా, ఇతర వ్యవసాయ ఉత్పత్తులపై ఎన్ని గంటలు చర్చించడానికైనా సిద్ధంగా ఉన్నామని, ఎక్కడకూ ప్రభుత్వం పారిపోవడం లేదని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. అయితే, ఇప్పుడే.. ఇక్కడే..చర్చించాలంటూ వైసీపీ సభ్యులు మొండి పట్టుపట్టడంతో శాసనమండలిలో ఈ అంశంపై వాగ్వాదం సాగింది. యూరియా సరఫరాతోపాటు వ్యవసాయ ఉత్పత్తులపై సభలో చర్చించాలని గురువారం మండలి ప్రారంభమైన వెంటనే వైసీపీ సభ్యులు వాయిదా తీర్మానం ఇచ్చారు. చైర్మన్ మోషేన్‌రాజు దానిని తిరస్కరించారు. దీంతో వైసీపీ సభ్యులు సభలో వెల్‌లోకి వెళ్లి నిరసన తెలిపారు. పోడియంపైకి ఎక్కి ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు స్పందించారు. "రైతులకు యూరియా సరఫరాతోపాటు వ్యవసాయ ఉత్పత్తులపై సభలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. శుక్రవారం జరిగే బీఏసీలో దీనిపై నిర్ణయం తీసుకుని, ఎన్ని గంటలైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం." అని వివరించారు. ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉందని మంత్రి, చైర్మన్ చెబుతున్నా వినకుండా వైసీపీ సభ్యులు వెల్‌లో నినాదాలు చేశారు. ఈ సమయంలో వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య వాగ్వాదం జరగడంతో చైర్మన్ సభను వాయిదా వేశారు. అనంతరం తిరిగి 10.31 గంటలకు ప్రారంభమైంది. మళ్లీ వైసీపీ సభ్యులు వెల్‌లోకి వెళ్లారు. ఈ సమయంలో మండలిలో ప్రతిపక్షనేత బొత్స




సత్యనారాయణ స్పందించారు. "యూరియా చాలా ముఖ్యమైన అంశం. ప్రభుత్వం తయారుగా ఉన్నప్పుడు ఎల్లుండిదాకా వాయిదా వేయడం ఎందుకు? అన్నీ రద్దు చేసి ఇప్పుడే చర్చించాలి. గతంలో యూరియా కోసం రైతులు రోడ్డెక్కిన సందర్భాలు ఉన్నాయా?" అని ఆవేశంగా ప్రశ్నించారు. దీనిపై అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఏం చేసింది, తమ ప్రభుత్వం 15 నెలల కాలంలో ఏం చేసిందనే విషయాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మరోసారి చైర్మన్ చెప్పడంతో వైసీపీ సభ్యులు నిరసన విరమించి కూర్చున్నారు.

## ప్రపంచంలో అగ్రభాగాన నిలపాలన్న బృహత్తరమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి. పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం పలికారు. తెలంగాణలో పెట్టే పెట్టుబడులకు ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందని, అవసరమైన భద్రత ఉంటుందని స్పష్టం చేశారు.

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19**

ప్రతిష్ఠాత్మక పబ్లిక్ ఎఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా పి ఏ ఎఫ్ ఐ ఇండియా ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. పారిశ్రామిక రంగంతో పాటు అన్ని రంగాల్లో ప్రగతి లక్ష్యాలపై తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఈ ఏడాది డిసెంబర్ 9 న ఆవిష్కరించబోతున్నట్టు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

లక్ష్య సాధన దిశగా పయనిస్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అందుకు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం పలికారు.

పారదర్శకమైన పరిపాలన అందించడానికి రాజకీయ సంకల్పం కావాలి. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలన్నదే మా ఆలోచన. దేశంలోనే యువ రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పటికీ తెలంగాణకు, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉంది.

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించాం. రాష్ట్రాన్ని భౌగోళికంగా మూడు ప్రాంతాలు.. కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ తెలంగాణగా విభజన చేశాం.

కోర్ అర్బన్ ప్రాంతంలో కోటి మంది నివసిస్తున్నారు. కోర్ అర్బన్ ప్రాంతం సేవా రంగానికి వినియోగించాలని ఈ ప్రాంతంలోని కాలుష్య కారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నాం. సెమీ అర్బన్ ప్రాంతాన్ని తయారీ రంగం కోసం ప్రత్యేక జోన్‌గా (మాన్యుఫాక్చర్) నిర్ణయించాం.

తెలంగాణలో అభివృద్ధికి తగినట్లు 70 కి.మీ ఉన్న మెట్రోను 150 కి.మీ పొడిగించాలని నిర్ణయించాం. ప్రస్తుతం అయిదు లక్షల మంది మెట్రోలో పయనిస్తున్నారు.. దానిని 15 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. సబర్మతీ తీరంలా మూసీని మారుస్తాం. అందుకు మూసీ నది పునరుజ్జీవంపై దృష్టి సారించాం.

హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నాం. 2027 నాటికి హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువగా ఉండనున్నాయి. అందుకే ఈవీలకు రాయితీలు ప్రకటించాం. రాష్ట్ర అవసరాలకు తగినట్లు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం, భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ అనుసంధానత కల్పిస్తాం.




తెలంగాణలో సేంద్రియ పంటలు పండుతున్నాయి. ప్రపంచ దేశాలను పట్టి పీడిస్తున్న మాదక ద్రవ్యాలను తెలంగాణలో కఠినంగా నియంత్రిస్తున్నాం. వాటి నిర్మూలనలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది.

మారుతున్న కాలానికి అనుగుణంగా విజ్ఞానంతో పాటు నైపుణ్యం అవసరం. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. తమ ప్రభుత్వం మహాత్మా గాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని అనుసరిస్తోంది. స్కిల్ యూనివర్సిటీలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు వస్తాయి.

స్పోర్ట్స్‌లో దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలకు వచ్చే మెడల్స్ చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఒలింపిక్స్ పతకాల సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం.

తెలంగాణకు ఓడ రేవు లేనందున, మచిలీపట్నం ఓడ రేవుతో అనుసంధానానికి ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, దానికి సమాంతరంగా రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం.

బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం తెలంగాణ నుంచి జరుగుతోంది. వ్యాక్సిన్ల తయారీలో హైదరాబాద్ ముందు వరుసలో ఉంది. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల ఆ దేశానికే ఎక్కువగా నష్టం చేకూర్చేలా ఉన్నాయి.." అని వివరించారు. ఈ సందర్భంగా జరిగిన చర్చా గోష్టిలో పి ఏ ఎఫ్ ఐ అధ్యక్షుడు చేతన్ కృష్ణ , సెల్ కాన్ గ్రూప్ చైర్మన్ గురుస్వామి నాయుడు గోద్రేజ్ కార్పొరేట్ ఎఫైర్స్ గ్రూప్ ప్రెసిడెంట్ రాకేష్ స్వామి పాల్గొన్నారు. కార్యక్రమానికి బిజినెస్ స్టాండర్డ్ ఎడిటోరియల్ డైరెక్టర్ అశోక్ భట్టాచార్య మాడరేటర్‌గా వ్యవహరించారు.

# అన్నప్రసాద కేంద్రంలో టీటీడీ ఈవో తనిఖీలు

### గత సంవత్సరం నుండి అన్నప్రసాదం రుచి పట్ల భక్తుల సంతోషం
### భక్తుల అపూర్వ స్పందనతో బాగా పెరిగిన ట్రస్టు నిధులు
### భక్తుల అభిప్రాయ సేకరణతో మరింత నాణ్యంగా సేవలు
### టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్

**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19**

తిరుమల, 2025 సెప్టెంబర్ 18: టీటీడీ అన్నప్రసాదం నాణ్యత, రుచుల పట్ల ప్రపంచవ్యాప్తంగా భక్తుల నుంచి వస్తున్న అపూర్వ స్పందన కారణంగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో ట్రస్టు కార్పస్ నిధులు చాలా బాగా పెరిగాయని టీటీడీ ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింగాల్ అన్నారు.

గురువారం సాయంత్రం ఆయన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడి దర్శన సమయాలు, టోకెన్ విధానం, క్యూ లైన్ సౌకర్యాలు, అన్నప్రసాదం రుచి, తిరుమలలో వివిధ పాయింట్ల వద్ద అన్న ప్రసాదాల పంపిణీ తదితర అంశాలపై సమాచారం సేకరించారు.

వంటశాల, స్టోర్ రూమ్, జీడిపప్పు బాక్స్‌లను పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అన్న ప్రసాద కేంద్ర సిబ్బంది, శ్రీవారి సేవకులతో కూడా ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నదానం కార్యక్రమం 1985లో ప్రారంభమై, 1994లో అన్నప్రసాదం ట్రస్టుగా ఏర్పడిందని చెప్పారు. 2020 వరకు ఈ కార్యక్రమం నడవడానికి టీటీడీ గ్రాంట్ ఇస్తూ వచ్చిందని, ఆ తర్వాత స్వయం సమృద్ధిని సాధించిందని తెలిపారు.

ప్రతి ఏటా విరాళాలు పెరుగుతున్నాయని, కార్పస్ నిధులు, వాటి వడ్డీలు గణనీయంగా పెరిగాయని చెప్పారు.

2023-24లో కార్పస్ రూ.1854 కోట్లు, 2024-25లో రూ.2127 కోట్లు, 2025 ఆగస్టు వరకు రూ.2263 కోట్లకు చేరిందని వివరించారు.

వడ్డీలు రూపంలో 2024లో రూ.221 కోట్లు, 2025లో రూ.270 కోట్లకు పెరిగిందని, ప్రస్తుతం వార్షిక వ్యయం రూ.150 కోట్లు ఉందని తెలిపారు. రూ.కోటి విరాళదారులు కూడా పెరిగారని, 2023- 24లో 14 మంది ఉంటే, 2024 - 25లో 25 మంది, ఈ సంవత్సరం ఐదు నెలల్లోనే 14



మంది రూ.కోటి పైగా విరాళం అందజేశారని చెప్పారు.

గత నాలుగు దశాబ్దాలుగా టీటీడీ భక్తులకు అందిస్తున్న విశ్వసనీయ సేవలతో భక్తులు విశేషంగా విరాళాలు అందజేస్తున్నారని అన్నారు.

ప్రస్తుతం తాము వార్షిక బ్రహ్మోత్సవాలపై దృష్టి సారించామని, భక్తుల అభిప్రాయాలు, ఈ-మెయిల్, డయల్ యువర్ ఈవో, వాట్సాప్, సర్వే, ఐ వి ఆర్ ఎస్. ద్వారా వచ్చే సూచనలు వ్యవస్థలో అవసరమైన చోట సవరణలు చేయడానికి కీలకంగా ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ క్రమంలో టీటీడీ బోర్డు, సిబ్బందంతా సహకరిస్తున్నారని ఈవో తెలిపారు. ఈ తనిఖీల్లో అన్నప్రసాదం డిప్యూటీ ఈవో శ్రీ రాజేంద్ర, స్పెషల్ క్యాటరింగ్ అధికారి శ్రీ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ చేయబడింది.

# పారిశుధ్యం క్షీణించి ప్రజలకు రోగాలు : సిపిఎం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నకరికల్లు : మండలంలోని చేజర్ల గ్రామంలో పారిశుధ్యం పడకేసిందని, సత్వరం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇన్‌ఛార్జి ఎంపిడిఒ సురేష్‌కు సిపిఎం నాయకులు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఈఊరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సైడ్ కాల్వల్లోని మురుగునీరు రోడ్డుపైకి చేరి నడవడానికి ఇబ్బందిగా ఉందని, దోమలు వ్యాప్తి చెంది స్థానికులు రోగాలపాలవుతున్నారని చెప్పారు. మరో తురకపాలెం సంఘటన పునరావతం కాకుండా చూడాలని కోరారు. గ్రామంలో ఓరవాగు సెంటర్ నుండి చర్చి మీదుగా స్వామి గుడి వద్దకు, ముస్లిమ్ కాలనీ నుంచి పాత చర్చి సెంటర్ వరకు సీసీ రోడ్లు వేయాలని, సైడు కాల్వలు నిర్మించాలని, రోడ్ల మరమ్మతులు చేయాలని కోరారు. సాగర్ కాల్వ నుండి బేతంరాజు చెరువుకు నీటి కోసం లిఫ్ట్ ఏర్పాటు చేయాలన్నారు. జల జీవన్ మిషన్ కింద గ్రామంలో తాగునీటి కోసం పైపుల నిర్మాణం పనులను పూర్తి చేసి ప్రతి ఇంటికీ నీరు సరఫరా చేయాలని విన్నవించారు. ఈ సమస్యలను పరిష్కరించకుంటే ఎంపిడిఒ కార్యాలయం ముట్టడిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఈవూరి అప్పిరెడ్డి, ఎస్.రామాంజి నాయక్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోలేదు- మంత్రి సత్యకుమార్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19

ఎన్.టి.ఆర్ వైద్యసేవ పేరుతో సేవలు అందిస్తున్నాం త్వరలో రూ.25 లక్షల వరకు సేవలు అందిస్తాం కోటి 43 లక్షల మందికి రూ.25 లక్షల చొప్పున బీమా రూ.3,732 కోట్లను నెట్‌వర్క్ ఆస్పత్రులకు ఇచ్చాం రూ.557 కోట్ల బకాయిలు మాత్రమే ఉన్నాయి-సత్యకుమార్ స్ర్కూటినీలో రూ.2,168 కోట్ల బకాయిలు-సత్యకుమార్

## అమరావతి సాయంత్రం టీడీపీ గూటికి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19

సీఎం చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరనున్న మర్రి రాజశేఖర్. రాజశేఖర్ తోపాటు టీడీపీలో చేరనున్న చిలకలూరిపేట వైసీపీ నేతలు.

## అమరావతి ప్రతిపక్ష హెూదా కోసం గతంలో ఏ నాయకుడు ఇంట్లో కూర్చోలేదు.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19

ప్రతిపక్ష హెూదా లేకున్నా గతంలో లోక్‌సభలో 30 స్థానాలతో టీడీపీ కీలకపాత్ర పోషించింది. ప్రజలు 11 సీట్లకు పరిమితం చేస్తే ప్రతిపక్ష హెూదా కావాలని కోరడం విడ్డూరంగా ఉంది. కౌన్సిల్‌కి వచ్చి వైసీపీ సభ్యులు ప్రశ్నిస్తుంటే, జగన్ శాసనసభకు ఎందుకు రావట్లేదు? సభలో ప్రతి సమస్యపై చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. శాసనమండలిలో మీ సభ్యులు ప్రశ్నలు అడుగుతున్నారు.. ప్రభుత్వం సమాధానం చెబుతుంది. శాసనమండలికి మీ సభ్యులు వస్తున్నప్పుడు, మీరు శాసనసభకు ఎందుకు రారు? : సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

## ఏపీ అసెంబ్లీలో విప్‌లపై డిప్యూటీ స్పీకర్ రఘురామ సెటైర్లు



ఆంధ్రప్రదేశ్ నివాస్ సెప్టెంబర్ 19

విప్‌లు మాటలు తగ్గించాలి: డిప్యూటీ స్పీకర్ రఘురామ విప్‌లు ఎక్కువైపోయారు: డిప్యూటీ స్పీకర్ రఘురామ

## తిరుపతి మదనపల్లె పూర్వ ఆర్డీవో మురళిని అరెస్టు చేసిన సీఐడీ పోలీసులు.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19

తిరుపతిలోని మురళి నివాసంలో అదుపులోకి తీసుకున్న పోలీసులు. సుప్రీంకోర్టు బెయిల్ రద్దు చేయడంతో మురళిని అదుపులోకి తీసుకున్న పోలీసులు. గతేడాది జులై 21న మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన దస్త్రాల దహనం కేసులో మురళి నిందితుడు.

## ఛీ.. ఛీ నువ్వేం తల్లివమ్మా. ప్రియుడి మోజులో పడి. వాడి మాట విని.. కన్న బిడ్డను సరస్సులో పడేసిన తల్లి



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19

రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందని ఓ కన్నతల్లి నిద్రపోతున్న మూడేళ్ల పాపను ప్రియుడు మాటలు విని సరస్సులో పడేసింది. నగర శివారులోని అన్నాసాగర్ సరస్సులో బుధవారం ఓ బాలిక మృతదేహం కనిపించింది. మృతదేహాన్ని బయటకు తీయించిన క్రిస్టియన్ గంజ్ పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి పాపనీ కన్న తల్లే పడేసింది అని నిర్ధారణ చేసుకొని ..అంజలీసింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

## అమరావతి : మున్సిపాలిటీల్లో పారిశుధ్యంపై ఏపీ శాసనమండలిలో ప్రశ్నోత్తరాలు.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19

ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన మంత్రి నారాయణ. వైసీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసి 85 లక్షల టన్నుల చెత్తను తొలగించలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక 82 లక్షల చెత్త తొలగించాం. అక్టోబర్ 2 నాటికి మరో లక్ష టన్నుల చెత్త తొలగిస్తాం. గతంలో పారిశుధ్య నిర్వహణ లోపంతో ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.50 కోట్లతో 21 వేల కి.మీ. డ్రెయిన్ల పూడిక తీశాం. రాష్ట్రంలోని 6,249 బ్లాక్ స్పాట్‌లు గుర్తించి 2 వేల గ్రీన్ స్పాట్‌లుగా మార్చాం. ఘనవ్యర్థాల నిర్వహణకు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ల ఏర్పాటుకు టెండర్లు పిలిచాం : మంత్రి నారాయణ

## లిక్కర్ కేసులో సిస్టం మిథున్ రెడ్డి



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19

ఏపీ లిక్కర్ కేసులో సిట్ కస్టడీలోకి ఎంపీ మిథున్‌రెడ్డి.. రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి మిథున్‌రెడ్డిని విజయవాడకు తరలించిన సిట్.. ఇవాళ, రేపు ఎంపీ మిథున్‌రెడ్డిని ప్రశ్నించనున్న సిట్ అధికారులు

## ఒక ఆడబిడ్డపై నలుగురు కలిసి దాడి చేస్తున్నారు! కవిత వ్యవహారంపై రేవంత్ రెడ్డి

**కవిత వ్యవహారమంతా కుటుంబం, ఆస్తి పంపకాల వివాదమేనని వ్యాఖ్య**

**కాళేశ్వరం అక్రమాలపై దర్యాప్తును సీబీఐకి ఇవ్వాలని కిషన్ రెడ్డి పదేపదే చెప్పారని వెల్లడి**

**స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న రేవంత్ రెడ్డి**

**పార్టీ ఫిరాయింపులపై నిర్దిష్ట నియమాలు ఏవీ లేవన్న ముఖ్యమంత్రి**

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 19




కల్వకుంట్ల కవిత వ్యవహారం, పార్టీ మారిన ఎమ్మెల్యేల అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, కవిత వ్యవహారం పూర్తిగా కుటుంబం, ఆస్తి పంపకాల వివాదమేనని వ్యాఖ్యానించారు. ఒక ఆడబిడ్డపై నలుగురు కలిసి దాడి చేస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవహారంతో సామాన్య ప్రజలకు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు సామాజికంగా బహిష్కరించారని వ్యాఖ్యానించారు. 2014-19 మధ్య కేసీఆర్ కేబినెట్‌లో ఒక్క మహిళ కూడా లేరని గుర్తు చేశారు. ఉద్యమం పేరుతో కేసీఆర్ కొన్ని వందల మంది పిల్లల ఉసురు పోసుకున్నారని ఆయన ఆరోపించారు. అది ఊరికే పోలేదని అన్నారు.

హైదరాబాద్ మెట్రో విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేటీఆర్ కలిసి అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. ఎల్ అండ్ టీతో ఒప్పందం చేసుకుంటేనే అనుమతులు ఇస్తామని కేంద్రం చెబుతోందని అన్నారు. కేంద్రంలో ఉన్న కిషన్ రెడ్డి ఇలాంటి మెలికలు పెడుతున్నారని విమర్శించారు.

కాళేశ్వరం అక్రమాలపై దర్యాప్తును సీబీఐకి ఇవ్వాలని కిషన్ రెడ్డి పదేపదే డిమాండ్ చేశారని, అలా చేస్తే 48 గంటల్లోనే ఈ కేసు విచారణ చేపట్టేలా చూస్తానని అన్నారని తెలిపారు. సీబీఐకి ఈ కేసును ఇచ్చి ఇన్ని రోజులు అవుతున్నా కిషన్ రెడ్డి ఎక్కడా మాట్లాడటం లేదని అన్నారు. సీబీఐ దర్యాప్తు ఆపాలని కేటీఆర్ కోరడంతో కిషన్ రెడ్డి దానిని అమలు చేశారని ఆరోపించారు. వారిద్దరి మధ్య అవినాభావ సంబంధం ఉ ందని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోలేదు

స్థానిక సంస్థల ఎన్నికలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ముఖ్యమంత్రి చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి మూడు బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్రపతి నిర్ణయం తీసుకునే గడువు అంశం కోర్టు పరిధిలో ఉందని అన్నారు. దీనిపై సుప్రీంకోర్టు ఏం చెబుతుందో వేచి చూస్తున్నామని తెలిపారు. న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై స్పందించిన ముఖ్యమంత్రి

ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై కూడా రేవంత్ రెడ్డి స్పందించారు. పార్టీ ఫిరాయింపులపై నిర్దిష్ట నియమాలు ఏవీ స్పష్టంగా లేవని ఆయన అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై బీఆర్ఎస్ నేతలకే స్పష్టత లేదని అన్నారు. ఆ పార్టీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని అసెంబ్లీలో హరీశ్ రావు చెప్పారని గుర్తు చేశారు. 37 మంది కాదని కేటీఆర్ ఇంకో మాట చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఇంటికొచ్చిన వారికి కండువా వేస్తే పార్టీ మారినట్లు అవుతుందా? అని ప్రశ్నించారు.


## సూర్యలంక బీచ్ ఫెస్టివల్, ప్రపంచ పర్యాటక దినోత్సవ ప్రచారానికి ఫ్లాష్ మాబ్స్ నిర్వహణ.

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్




సెప్టెంబర్ 19 టూరిజం అండ్ సస్టెయినబుల్ ట్రాన్స్ ఫార్మేషన్ థీమ్ తో ఏపీలోని వివిధ ప్రాంతాల్లో సెప్టెంబర్ 20 నుండి 25 వరకు ఫ్లాష్ మాబ్స్. వివిధ మాధ్యమాల ద్వారా యూనివర్సిటీలకు ఆహ్వానం పలుకుతోన్న ఏపీటీడీసీ. ఫ్లాష్ మాబ్ లో పాల్గొన్న వారికి సెప్టెంబర్ 27న వరల్డ్ టూరిజం డే సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా సన్మానం. యువతలో ఉత్సాహం కలిగించడంతో పాటు రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించడమే లక్ష్యంగా విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో సూర్యలంక బీచ్ ఫెస్టివల్ కు ఫ్లాష్ మాబ్స్ ఏర్పాటు చేస్తున్న ఏపీటీడీసీ. యువత ప్రతిభను ప్రదర్శించేందుకు సరైన వేదికగా నిలవనున్న ఫ్లాష్ మాబ్స్. ఇప్పటికే ధృవీకరించిన ఎస్ఆర్ఎం, కేఎల్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాలు.

## అమరవీరుల స్మరణార్థం. రక్తదానం.



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ.తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ.రక్తదానం పుడమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిజాం కు వ్యతిరేకంగా పోరాటం చేసి అమరులైన తెలంగాణ పోరాట యోధులను స్మరించుకుంటూ స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పుడమి ఫౌండేషన్ చైర్మన్ వెంకటపతి రాజు మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం పోరాటం చేసిన తెలంగాణ అమరవీరులు మనందరికీ స్ఫూర్తిదాయకమని అట్లాంటి గొప్ప త్యాగాలు కలిగిన మనుషులను గుర్తు చేసుకుంటూ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మందికి ప్రాణదాతలుగా మిగిలిపోయే గొప్ప అవకాశం లభిస్తుందని అన్నారు మానవ శరీరంలో ఎర్ర రక్త కణాలు 120 రోజులకు ఒకసారి చనిపోయి మళ్లీ పునరుద్ధరించబడతాయని కాబట్టి తప్పనిసరిగా ప్రతి మనిషి రక్తదానం చేయడం బాధ్యతగా స్వీకరించాలని కోరారు ఈ రక్తదాన శిబిరానికి దాదాపు 35 మంది దాకా యువకులు హాజరై రక్తదానం చేయడం అభినందనీయమని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పుడమి ఫౌండేషన్ పర్యావరణాన్ని కాపాడడం తో పాటు మానవత్వాన్ని నిలబెట్టడం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా పనిచేస్తుందని దేశంలోని యువత పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం ముందుకు రావాలని ఆ క్రమంలో పుడమి ఫౌండేషన్ మీ అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తుందని తెలియజేశారు. మీ ఫౌండేషన్ చైర్మన్ జె. వెంకటపతి రాజు రవికుమార్ ఫౌండేషన్ అధ్యక్షులు, పేట పవన్ కళ్యాణ్ కార్యవర్గ సభ్యులు

## కుళ్లిన గుడ్లు.. పురుగుల జావ..

రాజుపాలెం : నివాస్ న్యూస్ ప్రతినిధి మండలంలోని కుబాద్‌పురం (అనుపాలెం) జెడ్‌పి పాఠశాలలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ సభ్యులు డి.అమూల్య డిమాండ్ చేశారు. ఈ మేరకు పాఠశాలను ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం సందర్శించారు. విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం హెచ్‌ఎంను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అమూల్య మాట్లాడుతూ స్కూల్లో ప్లే గ్రౌండ్ దాదాపు 12 ఎకరాలున్నా వినియోగించడం లేదని, మధ్యాహ్న భోజనం నాణ్యంగా లేదని చెప్పారు. గుల్లిపోయిన గుడ్లు పెడుతున్నారని, రాగిజావలో పురుగులు వస్తున్నాయని అన్నారు. మరుగుదొడ్లున్నా ట్యాప్‌లు, సింకులు విరిగిపోయాయని చెప్పారు. ఆయమ్మ ఒక్కరే ఉన్నందువల్ల విద్యార్థులే పరిసరాలు పరిశుభ్రం చేయడం, వాటర్ క్యాన్స్ మోయడం తదితర పనులు చేయాల్సి వస్తోందని అన్నారు. 300 మంది విద్యార్థులున్న పాఠశాలలో పిఇటి కూడా ఉన్నారని, అయితే ఆటలు మాత్రం ఆడించడం లేదని విద్యార్థులు వాపోయారని తెలిపారు. వీటన్నింటినీ వారంలోగా పరిష్కరించకుంటే ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మణికంఠరెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, స్వరూప, చంద్రిక పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలకు వెళ్లకుండా అడ్డగింత

పిడుగురాళ్ల : నివాస్ న్యూస్ ప్రతినిధి వైద్య కళాశాలలను ప్రైవేటుకు అప్పజెప్పడానికి వ్యతిరేకంగా వైసిపి శుక్రవారం చేపట్టిన 'చలో మెడికల్ కళాశాల' కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలోని కాలేజీ వద్దకు వైసిపి శ్రేణులు వెళ్లేందుకు ప్రయత్నించగా అనుమతి లేదంటూ పట్టణ సిఐ వెంకటరావు ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. పలువుర్ని అదుపులోకి తీసుకుని పిడుగురాళ్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ రాష్ట్రం మిర్యాలగూడ వద్ద తనను అడ్డుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.